పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్): సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతిని, అక్టోబర్ 31న నిర్వహించే జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) పోలీసు శాఖ ఆధ్వర్యంలో సిటి ఆర్మడ్ పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అడిషనల్ డీసీపీ ఆడ్మిన్

శభరిష్ భారతదేశ సమగ్రత కోసం పాటు పడిన సర్దార్ వల్లభాయి పటేల్ యొక్క సేవలకు స్ఫూర్తిగా ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు తమవంతు కృషి చేస్తామని జిల్లా పోలీసు సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ...ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశం ఆయనను స్మరించుకుంటుందని, భారతీయ ఉక్కుమనిషిగా పిలువబడే సర్దార్ వల్లభాయి పటేల్, దేశసమగ్రభారతావనిని అందించారని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢమైన స్ఫూర్తితో దేశం యొక్క ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడటం మన బాధ్యతగా తీసుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఎస్ బీ ఏసీపీ ప్రసన్న కుమార్, ఆర్ఐలు రవి, శ్రీశైలం, సాంబశివరావు పాల్గొన్నారు.

నేటి నుండి 9వ తేదీ వరకు అమరవీరుల సంస్మరణ సభలు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 31 (విజయం న్యూస్): తిరుమలాయపాలెం న్యూడెమోక్రసీ శ్రేణులకు పిలుపునిస్తున్న పార్టీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్

బచ్చోడు గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గొర్రెపాటి రమేష్, ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ నిర్వహించారు ఈ జనరల్ బాడీ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, పాల్గొని మాట్లాడుతూ విప్లవోద్యమంలో అనేకమంది అమర వీరులు తమ రక్తాన్ని చిందించి ఈ దోపిడి వ్యవస్థను కూల్చివేయాలని,రాజ్యం కుట్రలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి బూటపూటకు ఎన్కౌంటర్లో అనారోగ్యంతోఎంతోమంది అమరవీరులు భూ పోరాటంలో చనిపోయారని వారి ఆశయాల భాగంగా ప్రతి సంవత్సరం నవంబర్ నెల ఒకటి తారీకు నుంచి తొమ్మిది వ తారీకు వరకు గ్రామ గ్రామాన అమర వీరులను కలుస్తూ వారి ఆశయాలు ముందుకు తీసుకుపోవటం కోసం సంస్కరణ సభలు జరపాలని కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం

అశ్వారావుపేట అక్టోబర్ 31(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 38వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ ఫోటోకు

పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు పలువురు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానావతు భీముడు నాయక్ మాట్లాడయ. స్వర్గీయ ఇందిరాగాంధీ హయాంలో దేశంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేయడం జరిగిందని బ్యాంకులు జాతీయ కారణం ,భూమిలేని పేదలకు భూ సంస్కరణ చట్టం తీసుకొచ్చి భూమి పంపిణీ పక్క ఇల్లు గ్రామ గ్రామానికి విద్యుత్ సరఫరా హరిజన గిరిజనులను గుర్తించి వారికి దేశంలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించారు దేశ రైతాంగం కోసం సాగునీటి ప్రాజెక్టుల స్థాపన ఉచిత విద్య వైద్యం దేశ యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించారు ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రవేశ పెట్టడం జరిగిందని వివరించారు.

ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముద్రగడ వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి రవి.పెద్దవరపు నాగరాజు.చల్లా రమేష్.. ఇనపనూరి రాంబాబు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు యాకూబ్ పాషా (సుభాని) మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతురాజు రాము మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్ల నాగేశ్వరరావు బొగ్గం బజార్ రజని ప్రకాశం బండి నాగరాజు షేక్ గాలిబూ కొరసా రాములు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీళ్ళచెరువులో పాము కాటుతో రైతు మృతి

(కూసుమంచి-విజయంన్యూస్): కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఓ రైతు పాముకాటుకు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.

టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపి మల్లేశం పెద్దన్నయ్య గోపి లక్ష్మయ్య నిత్యం వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆయన ఎప్పటిలాగే సోమవారం కూడా వ్యవసాయం చేసేందుకు చేను వద్దకు వెళ్లగా అక్కడ విషపాము కాటేసింది. దీంతో గోపిలక్ష్మయ్య కుటుంబ సభ్యులకు తెలియజేయగా, ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికి ఫలితం లేకపోయింది. లక్ష్మయ్య ఆ కాలం మరణం చెందారు. దీంతో ఆ కుటుంబంలో, గ్రామంలో విషాదం నెలకొంది.

ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ

- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ప్రగతి సాధకులకే పట్టం కట్టాలని పిలుపు
- మునుగోడులో మంత్రి అజయ్ భారీ బైక్ ర్యాలీ
- దారులన్నీ గులాబీమయం తోడుగా ఎర్రసైన్యం

ఖమ్మంప్రతినిధి,అక్టోబర్ 31(విజయంన్యూస్): దేశంలో ప్రజల మధ్య కులం, మతం పేరుతో బీజేపీ చిచ్చు పెడుతున్న దని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. సోమవారం మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో కొరటికల్ గ్రామంలో జరిగిన భారీ బైక్ ర్యాలీలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. బీజేపీ పాలనలో నిత్యావసర ధరలు పెంచారని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేశారని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గుజరాత్ లో కాంట్రాక్ట్ పనుల కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలను తీసుకొచ్చా రని పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థి ఇస్తున్న హామీలకు మోడి బాధ్యత వహిస్తాడా అని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ రక్కసిని తొలగించిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు.మునుగోడు నియోజకవర్గం కొరటికల్ గ్రామం గులాబీమయమైంది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో గులాబీ సైనికులకు తోడు వామపక్షాల బైక్ ర్యాలీతో హోరెత్తింది. సోమవారం మును గోడు టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రచార కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరు కాగా, ఆయనకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ర్యాలీ ప్రారంభంకాగానే పూల వర్షం కురిపించారు. మహిళలు బోనాలతో తరలివచ్చారు. మంత్రికి పూలబొకే అందించి, శాలువాలతో సన్మానించారు. మంత్రితో సెల్ఫీలు దిగేందుకు యువత పోటీపడింది. వాహనాలు, పార్టీ కార్యకర్తలు, ప్రజలతో గ్రామం నిండిపోయింది. రెండు గంటల పాటు సాగిన ర్యాలీలో యువత కేరింతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యకర్తల్లో మంత్రి అజయ్ బైక్ ర్యాలీ మరింత జోష్ నింపింది. గ్రామ వాసులందరూ ఇండ్లకు తాళాలు వేసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ర్యాలీకి తరలివచ్చారు.

ఇంటింటికి మంచినీరు, పింఛన్లు, యువతకు ఉద్యోగా వకాశాలు కల్పిస్తున్న టీఆర్ఎస్‌కు అండగా నిలవాలని, అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశంలో అద్భుత పాలన కేసిఆర్ సారథ్యంలో తెలంగాణలో కొనసాగుతుందని ప్రగతిని సాధించే తెరాస పార్టీకే పట్టం కట్టాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

- అధికారులకు ఆదేశించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 31(విజయంన్యూస్): ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్"

డే"లో అర్జీదారులను నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా, కొనిజర్ల మండలం లాలాపురంకు చెందిన కె. భద్రయ్య తాను ఉపాధిహామీ పథకం క్రింద పనిచేసేవాడినని, లాలాపురం గ్రామ పంచాయతీని వైరా మునిసిపాలిటీలో విలీనం చేయడంతో తనను పనినుండి తీసేసారని, తాను వికలాంగుడినని, తనకు ఉపాధికల్పించమని దరఖాస్తు చేయగా, పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిం దిగా జిల్లా ఉపాధికల్పనాధికారిని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం,ఊటుకూరు గ్రామం నుండి ఎన్. నాగమణి, తాను వితంతువునని, మంజూరయిన ఆసరా పెన్షన్ నిలుపుదల చేసారాని, తిరిగి ఇప్పించుటకు కోరగా, డిఆర్డీవో నీ విచారణ చేసి తగు చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం నుండి రేగళ్ల రామారావు, తాను వికలాంగుడినని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవోకు చర్యలకై కలెక్టర్ ఆదేశించారు.

తిరుమలాయపాలెం మండలం, గ్రామం నుండి పి. ప్రియాంక, అంగన్వాడీ ఆయా పోస్లో నియామకానికి కోరగా, పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం గుదిమల్ల నుండి బి. వెంకటేశ్వర్లు, తనకు సర్వే నెం. 5129 లో ఎకరం పట్టా భూమి ఉండగా, బాబాయి కుమారులు దౌర్జన్యం చేసి ఆక్రమిస్తున్నారని, సహకరించుటకు కోరగా, రూరల్ తహసీల్దార్‌కు విచారించి, తగు చర్య తీసుకోవాల్సినదిగా కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం అనాసాగరం సిహెచ్. రాధ సర్వే నెం. 40/2/1 లో 1.03 ఎకరాల భూమి మిస్సింగ్ సర్వే నెం. గా ఉన్నట్లు చర్యకై దరఖాస్తు సమర్పించగా, అట్టి దరఖాస్తును పరిశీలించి చర్యలు చేపట్టవలసినదిగా ధరణి సూపరిం టెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. కొనిజర్ల మండలం అంజనాపురం నుండి బెల్లంకొండ సూరమ్మ తాను పోడు భూమిలో వ్యవసాయం చేస్తున్నట్లు, విచారణ, సర్వే చేసి హక్కులు కల్పించుటకు కోరగా, జిల్లా అటవీ అధికారిని పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం పేరువంచ గ్రామం నుండి శీలం పుష్పమ్మ 2వ వార్డులో తనకు గల ఇల్లు, వ్యవసాయ భూమి, చెట్లు, కాంపౌండ్ వాల్ గ్రీన్ ఫీల్డ్ రహదారి భూసేకరణలో కోల్పోయానని, వ్యవసాయ భూమి, చెట్లు, కాంపౌండ్ వాలకు మాత్రమే పరిహారం ఇచ్చారని, ఇంటికి పరిహారం మంజూరుకు కొరకై, తనిఖీ చేసి తగు చర్యలకై ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం నాగులవంచ నుండి నాగలక్ష్మి, తన భర్త ప్రవీణ్ డిఆర్ఎస్లో పనిచేస్తూ, విధుల్లో ప్రమాదవశాత్తూ మరణించారని, తమకు ఇల్లు లేనందున డబల్ బెడ్ రూం ఇల్లు మంజూరుకు కోరగా, తహసీల్దార్‌కు చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. యూనిటీ ఆఫ్ మాల అసోసియేషన్ వారు క్రొత్త కలెక్టరేట్ వద్ద డా. బీఆర్. అంబెద్కర్ విగ్రహ ఏర్పాటుకు కోరగా, అదనపు కలెక్టర్, డిడి సాంఘిక సంక్షేమ శాఖ వారు పరిశీలన చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. టీఎన్ఎస్ఏ బాధ్యులు తిరుమలాయ పాలెం మండలం బచ్చోడుతాండకు రెగ్యులర్ కార్యదర్శి నియమించాలని కోరగా, జిల్లా పంచాయతీ అధి కారిని చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. "గ్రీవెన్స్ డే"లో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో ఎగిరేది గులాబీ జెండానే

- మర్రిగూడ బంజారా సమ్మేళనంలో బాదావత్ లక్ష్మణ్ నాయక్

(కూసుమంచి-విజయంన్యూస్): మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నాంపల్లి, మర్రిగూడ మండలాల బంజారా యువకుల సమ్మేళనంలో టిఆర్ఎస్ ఎస్టి సెల్ రాష్ట్ర నాయకులు, జిల్లా

సీనియర్ నాయకులు బాదావత్ లక్ష్మణ్నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజా రిటీతో గెలిపించాలని కోరారు. మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, ట్రై కార్ చైర్మన్ రామచంద్రనాయక్, జిసిసి చైర్మన్ వాల్య నాయక్, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ రమణ నాయక్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది, గిరిజనులకు 10% రిజర్వేషన్ పెంచుతూ మన ఆత్మగౌరవాన్ని పెంచిన గిరిజన పక్షపాతి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని అన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలుపుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. బిజెపి, కాంగ్రెస్ అభివృద్ధి నిరోధక పార్టీలని, వారికి ఇక్కడి ప్రజల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని లక్ష్మణ్ నాయక్ విమ ర్శించారు. దశాబ్దాలుగా మునుగోడు ప్రజలను పట్టిపీడిస్తున్న ఫ్లోరోసిస్ రక్కసిని తరిమికొట్టి, మునుగోడు నియోజకవర్గంలో ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధినీటిని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుందని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి వైపే ప్రజలు అడుగులు వేస్తూ, స్వచ్ఛందంగా ఇతర పార్టీల నుండి వచ్చి గులాబీ కండువా కప్పుకొని పార్టీలో చేరుతు న్నారని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ మోసపూరిత, మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని లక్ష్మణ్ నాయక్ హితవు పలికారు. నమ్మి ఓటేసిన రాజగోపాల్ రెడ్డి మమ్మల్ని నట్టేట ముంచారని ప్రజలు విమర్శిస్తున్నారని, టీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. మును గోడు అభివృద్ధి కోసం ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ప్రభంజనం సృష్టించిన కందాళ ఫౌండేషన్

తిరుమలాయపాలెం, అక్టోబర్ 31 (విజయం న్యూస్): పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల లోని విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ చాలా ఉపయోగపడిందని సుమారు

260 మంది అభ్యర్థులు ఎస్సై/కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్ష లకు అర్హత సాధించారు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన క్వాలిఫైయింగ్ విద్యార్థులు ఈ సందర్భంగా వారు పొందిన ఉచిత కోచింగ్ ఉచిత మెటీరియల్ తమకు చాలా బాగా ఉపయోగపడ్డాయని హర్షం వ్యక్తం చేశారు సుమారు కోటి 50 లక్షలతో కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1500 మంది విద్యార్థులకు వివిధ పరీక్షలకు ఉచిత కోచింగ్, ఉచిత భోజన సదుపాయం, విలువైన ఉచిత మెటీరియల్ నిరుద్యోగులకు అందించిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా దేహదారుఢ్య పరీక్షలకు అర్హత సాధించిన నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో అవసరమైన ఫిజి కల్ ట్రైనింగ్ మెయిన్స్ పరీక్షకు ఉచిత కోచింగ్ సదుపాయం కల్పిస్తానని ఎమ్మెల్యే కందాళ హామీ ఇచ్చారు త్వరలోనే కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీం ఏర్పాటు చేసి విద్యార్థులకు కావల సిన అన్ని సదుపాయాలను కల్పిస్తాం అని చెప్పారు

ఖమ్మంలో ఐక్యత రన్

- హాజరైన పలువురు జిల్లా అధికారులు

ఖమ్మంప్రతినిధి,అక్టోబర్ 31(విజయంన్యూస్): జాతీయ ఐక్యతా దినోత్సవం (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి)ని పురస్కరించుకుని భారతదేశంలో ఐక్యత రన్/ర్యాలీ నిర్వహించాలని ప్రణాళికతో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా సోమవారం సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్ వరకు యూనిటీ రన్ నిర్వహించారు. ఇట్టి రతను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పరందామరెడ్డి, జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖాధికారి రవిబాబు, ఎన్.సి.సి జితెందర్ సుబేదారి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్ చింతల జెండా ఊపి ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడమే కాకుండా వివిధ రాష్ట్రాలలోని రాచరిక వ్యవస్థలను, జాగీర్లను రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంలో అసమానమైన కృషి చేశారని వారు తెలిపారు. రలో ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది బానుచందర్, వాలం టీర్స్ నాగచారి, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహాల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

(ఖమ్మం-విజయంన్యూస్): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని సోమవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్,జిల్లా అధికారులతో కలిసి దేశ ఐక్యత పై

ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశపు ఉక్కు మనిషిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుగాంచారని, ఆయన పుట్టినరోజు జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడము జరుగుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత తొలి ఉప ప్రధాని, తొలి హోం మంత్రిగా దేశాన్ని ఐక్యంగా తీర్చిదిద్ది మనలో సమైక్య స్ఫూర్తి నింపిన వ్యక్తి ఆయనని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్,జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కామాంధులను కఠినంగా శిక్షించండి

- దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ డిమాండ్

(ఖమ్మం-విజయంన్యూస్): ఖమ్మం పట్టణంలో టేకులపల్లి కేసీఆర టవర్ లో 5 ఏండ్లు చిన్నారిపై అత్యాచార యత్నం సంఘటన నూ దిశా ప్రొటెక్షన్

వెల్ఫేర్ పౌండేషన్ తీవ్రంగా ఖండించింది. మొన్న హైదరాబాద్ సంఘటన మరిచిపోక ముందే మరో అఘాయిత్యం, చోటు చేసుకోవడం దురదృష్ట కరమని, నేడు ఇటువంటి కామాందుల మధ్య చిన్నారులను కాపాడు కోవటం ఎలా అని తల్లిదండ్రులు భయాందళనలో ఉన్నారని దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ కావేటి రేవతి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా కెసిఆర్ టవర్లో 4 ఏళ్ళ చిన్నారిపై అత్యాచా యత్నం జరిగిందని ఇంకా బయటకి రాని సంఘటనలు మరెన్నె వున్నాయని ఈ అఘాయితోనికి పాల్పడిన కామాంధుడిని వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఖానాపురం హవేలీ ఎస్సైకి సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ . కావేటి రేవతి , కమిటీ సభ్యులు . పమ్మి అనిత. గణేష్ జ్యోతి, లీగల్ అడ్వైజర్ శ్రుతి, తదితరులు పాల్గొన్నారు

గౌస్ పాషాకు అబ్దుల్ కలామ్ పురస్కారం

(ఖమ్మం-విజయంన్యూస్): ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ ప్రైవేట్ ఉపాధ్యాయుడు అరవింద స్కూల్ ప్రిన్సిపల్, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్

ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అయినా గౌస్ పాషా కు హైదరాబాద్ కు చెందిన కీర్తి ఆర్ట్స్ అకాడమీ వారు అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకొని, ఏపీజే అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం/ నంది పురస్కారం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కీర్తి ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ చైర్మన్ బిందు లిమ్మా, సినీ నటిమణులు మహతి, సృజన, తెలంగాణ స్టేట్ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వి. కృష్ణమోహన్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా బాధ్యత వహిస్తున్న సముద్రాల వేణుగోపాల చారి తదితరులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీత అయిన గౌస్ పాషా ను పలువురు అభినందించి శుభా కాంక్షలు అందజేశారు.

పేదల పెన్నిది ఇందిరాగాంధీ

◆ జెడ్.పి.టి.సి వెంకటరెడ్డి

అశ్వారావుపేట అక్టోబరు 31(విజయం న్యూస్): పేదల పెన్నిది ,ఉక్కు సంకల్పం తో దేశాన్ని ముందుకు నడిపించిన ధీరోదాత్త మహిళ ఇందిరాగాంధీ అని అన్నారు చంద్రుగొండ మండల జెడ్పీటీసీ వెంకట రెడ్డి. సోమవారం భారత రత్న,ఉక్కు మనిషి,మాజీ ప్రధాన మంత్రి గౌ,శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ., జెడ్పీటీసీ వెంకట రెడ్డి.తొలుత ఈ కార్యక్రమంలో ప్రధాన సెంటర్లో మొక్కలు నాటడం జరిగింది,తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,పాలు మరియు బ్రెడ్ పంచటం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సభలొ మాట్లాడారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ తీసుకొన్న సహసోపేతమైన నిర్ణయాలను,సేవలను వివరిస్తూ కొనియాడారు.ఈ స్ఫూర్తితో ప్రతి కార్యకర్త క్రుషి చేయాలని,రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షాబీర్ హుసేన్ ఇబ్న్ ర,ఉప సర్పంచ్ ధారవత్ రామారావు,సర్పంచ్ వినోద్,కిషాన్ సెల్ అధ్యక్షులు బొర్రా సురేష్,మాజీ సర్పంచ్ రుక్మిణీ,వార్డు సభ్యురాలు బడుగు సుజాత,మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్,బీసీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాములు, మండల నాయకులు సంకా శంకర్,బడుగు శంకర్,సంకా కృపాకర్,మండల నాయకులు నల్ల మోతూ రమణ గారు, చుంద్రు విజయ్,కేషబోయిన నర్సింహ రావు,వార్డు సభ్యులు రామి శెట్టి వెంకటేశ్వర్లు,బుంగా శ్రీను,బడుగు వెంకటేశ్వర్లు, కన్నయ్య,బడుగు రాములు, వేణు, యాకోబ్, బడుగు ఎల్లయ్య, మనోహర్, నరసింహారావు, అప్పా రావు, బడుగు వెంకటేష్ (చిన్ని) మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

ఒక్క పూట విధులు

నిర్వహించని గ్రామ సెక్రెటరీ

తిరుమలాయపాలెం, అక్టోబర్ 31 (విజయం న్యూస్): తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో సోమవారం గ్రామ సెక్రెటరీ విధులకు సరిగా హాజరు కావట్లేదు అని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు గ్రామంలో ఉన్న సమస్యలపై సెక్రటరీకి తెలియపరచుకుందాం అనుకున్న పై అధికారులకు తెలియపరచాలన్న గ్రామ సెక్రెటరీ ఎప్పుడు అందుబాటులో ఉండటం లేదని గ్రామ

ప్రజలు పలుమార్లు అడిగినప్పటికీ పట్టించుకోవట్లేదని ప్రజలు వాపోతున్నారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విధులను సక్రమంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న మాటలను గాలికి వదిలేస్తున్నారు కాకరవాయి గ్రామపంచాయతీ సెక్రటరీ పై గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు సెక్రటరీ తో అవసరం ఉండి ప్రజలు సంతకాలకు మూడు రోజుల నుండి తిరుగుతున్న గ్రామపంచాయతీ సెక్రటరీ స్పందించట్లేదు సోలిపురం సెక్రటరీగా ఇన్చార్జి బాధ్యతలు తీసుకొని సోలిపురం గ్రామ ప్రజలు సంతకాలపై వచ్చిన తరుణంలో ఈరోజు అక్టోబర్ 31న గ్రామపంచాయతీ సెక్రటరీ 11 గంటలకు విధుల్లో నుంచి వెళ్లారని గ్రామ ప్రజల ద్వారా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్

జయంతి ఉత్సవాలు

అశ్వారావుపేట అక్టోబర్ 31(విజయం న్యూస్): దేశ స్వాతంత్రం తరువాత ఏర్పడిన క్లిష్ట పరిస్థితులను పరిష్కరించిన ధీరుడు,సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వివరించారు అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు జల్లిపల్లి. శ్రీరామమూర్తి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట గ్రామంలోని

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్దార్ పటేలద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ముందుగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు, మొదటి భారత ఉప ప్రధాని,550 సంస్థానలను భారత దేశం లో విలీనం చేసిన వ్యక్తి ఆపరేషన్ పోలొ ద్వారా రజాకార్ల నుండీ హైద్రాబాద్ విముక్తి నీ కల్పించిన యోధుడన్నారు. హిందువులకు అతి పవిత్రమైన జ్యోతిర్లంగాలలో ఒకటైన సోమనాథ్ దేవాలయాన్ని పునర్నిర్మానించిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయను చేసిన సేవలను వివరించారు.నేటి యువత ఆ స్ఫూర్తి తో పని చేయాలని కోరారు.. . ఈ కార్యక్రమంలో యు.డి.సి కుమారి,ఎల్.డి.సి శ్రీనివాస్, టైపిస్ట్ ప్రసాద్, రాజేశ్వరి,వెంకట్రావు, టి.ఆర్.ఎస్ పార్టి సీనియర్ నాయకులు నార్లపాటి. రాములు, అల్లిగుడేం ఉప సర్పంచ్ బాబు రావు, కార్యాలయ సిబ్బంది, చారీ, పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

"అనునిత్యం ప్రజల కోసం" కార్యక్రమం

-బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్, అక్టోబర్ 31(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో 6వ రోజు అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమంలో భాగంగా రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ఒడియా క్యాంప్, సాయిబాబా గుడి, ఏరియాలలో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ,విస్తృతంగా పర్యటించారు. ఉదయం 6 గంటల నుంచి కాలనీలలో పర్యటించి సమస్యలను ప్రజల ద్వారా గుర్తించారు త్రాగునీరు డ్రైనేజీ రహదారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు ప్రజలు జెడ్పిటిసి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారు లతో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడారు సమస్యలను త్వరగారితిన పూర్తి చేయాలని ఆమె కోరారు.పినపాక నియోజకవర్గలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు, నియోజవర్గంలో మిగిలి పోయినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను శ్రీ రేగా కాంతారావు కృషితో, కోట్లాది రూపాయల నిధులు మంజూరు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారన్నారు, వారి సహకారంతో అనేక గ్రామాలకు సిసి రోడ్లు బీటి రోడ్ల నిర్మాణం, కల్వర్టులు బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ప్రజల దగ్గరికి వెళ్లి వారితో కాసేపు ముచ్చటించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకు న్నారు, గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను

తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు సహకారంతో పరిష్కరిస్తామని ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్తు కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు, ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా తాగునీరు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు, భారతదేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సారపాక బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొసకంచి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము.లక్ష్మీ చైతన్య రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, మాజీ ఎంపీటీసీ బిక్షపతి మండల మహిళా అధ్యక్షురాలు లలిత, నక్క రమాదేవి, బెబ్బిలి,కర్రీ బాలాజీ, కాకాని రాంబాబు,నాగ, అరుణ్ ప్రసాద్,పంగి సురేష్, నాగ్. సురేష్, బాలాజీ, అశోక్, సూదిపాక ఈశ్వరరావు ధారా నరసింహారావు, రెడ్డి పోగు రవి, ధారా వెంకట్ రాములు, యువజన దాసరి మోహన్, నాయకులు భూక్య కృష్ణ, ముడ్.మని, ములకలపల్లి ప్రసాద్, రాయల నరేంద్ర, జీనుగు దాసు, గొడ్ల రాజు, నాగ్.రవి, ఫోటోగ్రాఫర్ సురేష్, సోను, చెలికాని శివరామకృష్ణ, చింతా పృద్వి,ప్రేమ్, రాజేష్,నాగ్. సందీప్, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, రంజిత్ ,ఏసు చింటూ, డానియల్, మహేష్, నారాయణ, అజయ్,వేణు, రాజేష్, జానీ, మహేష్, బలరాం, ఆకాష్, మహేష్, రమేష్, సందీప్పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్ర తరలిన కాంగ్రెస్ శ్రేణులు

◆ **150 బస్సులు, 200 కార్లలో పాదయాత్రకు వెళ్లిన ఖమ్మం పార్లమెంట్ కు చెందిన కార్యకర్తలు**

◆ **ర్యాలీని ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

(ఖమ్మం-విజయంన్యూస్): ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టి భారత్ జోడో పాదయాత్రకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన వందలాధి మంది కార్యకర్తలు,

నాయకులు భారత్ జోడో పాదయాత్రకు తరలివెళ్లారు. ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు 15 బస్సులు, 10 నుంచి 20 కార్లను ఏర్పాటు చేయగా, ఆ వాహనాల్లో కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కొత్తగూడెం నుంచి 20 బస్సులు, 20 కార్లు, వైరా నుంచి 10 బస్సులు, 10 కార్లు, ఖమ్మం నగరం నుంచి 10 బస్సులు, 10 కార్లు, వైరా నుంచి 20 బస్సులు, 10 కార్లు, పాలేరు నుంచి 10 బస్సులు, 15 కార్లు, సత్తుపల్లి నుంచి 5 బస్సులు 5కార్లు, మధిర నుంచి 30 బస్సులు, 20 కార్లు, ఆశ్వరరావుపేట నుంచి 10 బస్సులు, ఇలా ప్రతి నియోజకవర్గం నుంచి భారీగా జనం తరలివెళ్లారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు ఎం.డీ.జావిద్, నియోజకవర్గ ఇన్ చార్జులు రాయల నాగేశ్వరరావు, రాందాసునాయక్,మధిర నుంచి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతిమణి నందిని, కొత్తగూడెంలో ఇంచార్జ్ పెంద్ర అంజయ్య,

ధర్మరావు, బాలశౌరి వాహనాల ర్యాలీలను ప్రారంభించారు. అనంతరం పాదయాత్రకు చేరిన తరువాత ఖమ్మం జిల్లా నుంచి పువ్వాళ్ల దుర్గప్రసాద్, ఎం.డి.జావిద్, వనం బాబు, పెంద్ర అంజయ్య, బచ్చలకూర నాగరాజు మరికొంత మంది నాయకులు రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గప్రసాద్, ఎండి.జావిద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలందరికి, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

శ్రామిక వర్గానికి ఏ.ఐ.టి.యు.సి.నే భరోసా..

◆ **గుండెపంగు మల్లేష్**

◆ **ఘనంగా AITUC 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

కూసుమంచి: శ్రామిక వర్గానికి ఏఐటియుసినే భరోసా అని సంఘం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ అన్నారు ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

కూసుమంచి మండల కేంద్రంలోని రింగ్ సెంటర్ నందు ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు తోలుతా ఏఐటీ యూసీ పతాకాన్ని సంఘం కార్యదర్శి గుండెపంగు మల్లేష్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ భారత దేశంలో కార్మికుల హక్కుల కోసం 1920 అక్టోబర్ 31 న బొంబాయి నగరంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు లాల లజపతి రాయ్, నెహ్రూ, డాంగే, ఇంద్రజిత్ గుప్తా తదితరులు నాయకత్వాన ఏఐటీయూసీ ఆవిర్భవించిందని ఆనాటి నుంచి అనేక ఉద్యమాల నిర్వహించి అనేక చట్టాలు సాధించిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను ఆదానీ అంబానీల కబంధహస్తాల్లో బందీగా మార్చారని, ఎవడబ్బ సొమ్మని ప్రభుత్వ రంగ సంస్థలను కుబేరులకు కట్టబడుతున్నారని ప్రశ్నించారు. జాతి సంపదను కార్పొరేట్లకు దోచిపెడతామంటే చూస్తూ ఊరుకొం అని హెచ్చరించారు. బీజేపీ మోడీ ప్రభుత్వం వచ్చాక దేశ ప్రజల సొమ్ముతో నెలకొల్పిన అనేక పరిశ్రమలు, సంస్థలును కారు చవకగా ప్రైవేట్ పెట్టుబడిదారులు అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలు మొత్తం మార్పు చేస్తున్నరుని, కార్మికుల హక్కుల పరిరక్షణ లేకుండా మోడీ ప్రభుత్వం చేస్తుందిని అన్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర కార్మిక చట్టం తేవాలని, సుప్రీకోర్టు ఆదేశానుసారం కనీసవేతనమ్, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగులగా గుర్తుంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జిల్లా శంకర్, జిల్లా సైదులు, ఉపేందర్ గ్రామపంచాయతీ కార్మికులు నాలగాటి ఉపేందర్ P. వీరయ్య p. ఉపేందర్ K. గురవయ్య, G బిక్షం, G.ముత్తయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

(ఖమ్మం-విజయంన్యూస్): మహిళా ప్రధాని, భారత రత్న ఇందిరాగాంధీ 38వ వర్ధంతి,జిల్లా కాంగ్రెస్ కార్యాలయము సంజీవరెడ్డి భవన్ లో సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఇందిరాగాంధీ ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్యావాదం, సర్వమత సమ్మేళనం, ప్రజాస్వామ్యం వంటి విశయాలలో ఇందిరాగాంధీ తన పట్టును ఏనాడు సడలన్విలేదని, అట్టడుగు బలహీన వర్గాల ప్రజలను ఉద్దరించి ప్రజాస్వామిక వ్యసస్థకు పునాది వేసిన ఘనత శ్రీమతి ఇందిరాగాంధీకే దక్కుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన ఇందిరాగాంధీ భారతదేశాన్ని సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి పరిచారన్నారు. బ్యాకులను జాతీయాకరణం చేయడం వంటి కీలక సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. హరిజన, గిరిజన వర్గాల వారు ఇందిరాగాంధీని కనిపించే దేవతగా కొలిచేవారు. అంతేకాకుండా భారతదేశ మహిళా ప్రధానిగా చరిత్రకెక్కారని వారు అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 20 సూత్రాల ఆర్థిక పథకం ప్రవేశపెట్టి అట్టడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేసిన నాయకురాలు ఇందిరాగాంధీ అన్నారు. తదుపరి పాత మున్సిపాలిటి కార్యాలయం వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహా నికి మాజీ ఖమ్మం కార్పోరేటర్ వడ్డెబోయిన నర్సింహారావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన శంకర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలే లక్ష్యంగా రాజ్యంగంలో పలు కీలక సంస్కరణలు ఎంతో ధైర్యంగా చేసారని, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, కనిపించేదైవం, భారతదేశ వీరవనీత, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ గారని వారు అన్నారు వారి అడుగుజాడల్లో ప్రతి నాయకులు, కార్యకర్తలు నడవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీయ.. హుస్సేన్, మూడుముంతల గంగారాజ్ యాదవ్, సంపటం నర్సింహరావు, రేణుక శ్రీనివాస్, యం. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నా పదవి అలంకార ప్రాయమేనా..?

◆ **ప్రోటోకాల్ లేని పదవి ఎందుకు..?**

◆ **రైతు సమన్వయ సమితి మండల కన్వనర్ గుగులోత్ శీను**



కారేపల్లి అక్టోబర్31 (విజయం న్యూస్): సింగరేణి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా ఉన్న నా పదవి అలంకార ప్రాయమేనా అని మండల రైసస అధ్యక్షుడు గుగులోత్ శ్రీను నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలో వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు ఈ సందర్భంగా పాత కమలాపురంలో సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా ఉన్న తన పేరు శిలాఫలకంపై పెట్టకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ శాఖ డీఈ వెంకటరెడ్డితో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిని ప్రోటోకాల్ ప్రకారం గౌరవించడం లేదని అడగగా రైతు సమన్వయ సమితికి ప్రోటోకాల్ లేదని వెంకట్ రెడ్డి చెప్పారని శ్రీను నాయక్ పేర్కొన్నారు. వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి నాడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన సమయం నుండి నేటి వరకు ఎమ్మెల్యే మాటను శిరసావహిస్తూ ప్రయాణిస్తున్నానని, ప్రోటోకాల్ లేని పదవి ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో నమ్మిన నాయకుడిని ఏ రోజు తాను మోసం చేయ లేదని నేడు ఎమ్మెల్యేతో సైతం అదేవిధంగా ప్రయాణించినా ఇలాంటి అలంకారప్రాయమైన పదవులతో అవమానకరంగా ఉందన్నారు.

ఘనంగా ఇందిర గాంధీ వర్ధంతి

◆ **పాల్గొన్న టిపిసిసి సభ్యులు వగ్గేల పూజ**

అశ్వారావుపేట అక్టోబరు 31(విజయం న్యూస్): ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా అశ్వరావుపేట మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు టిపిసిసి సభ్యులు వగ్గెల పూజా ఈ

సందర్భంగా అమె మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశం కోసం సేవలను గుర్తు చేసారు.పేదల పెన్నిది,ఉక్కు సంకల్పంతో సహ సోపేతమైన నిర్ణయాలు తీసుకొన్న ధీర వనితని కొనియాడారు.ఆ స్ఫూర్తితో పార్టీ లోని ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్న కేశవరావు అనసూయ ఎంపీటీసీ వేముల భారతి ఎంపీటీసీ సత్యవరపు తిరుమల బాలయ్య ఎంపిటిసి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బూసి పాండురంగ బండారు మహేష్ ,, ఇబ్రహీం మాజీ సర్పంచ్,, దేవరాజు కృష్ణ జేమ్స్ నరేష్ పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

◆ **బహుమతి ప్రదానం కార్యక్రమంలో పాల్గొన్న ఆల్లకుంట**

కల్లూరు అక్టోబర్ 31(విజయం -న్యూస్): ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర స్థాయి కబడ్డి చాంఫియన్ షిప్ టోర్నమెంట్ అద్భుతంగా జరిగింది.మూడు రోజులపాటు జరిగిన ఈ టోర్నమెంట్‌కు రాష్ట్ర స్థాయిలోని

సుమారు 15 జిల్లాల నుంచి కబడ్డి క్రీడాకారు లు హాజరై య్యారు. పురుషులు,మహిళల విభాగంలో జరిగిన ఈ పోటీల్లో ఓవరాల్ చాంఫియన్‌గా నల్గొండ జిల్లా నిలిచింది. రెండవ స్థానంలో రంగారెడ్డి నిలిచింది.విజేత లకు బహుమతి ప్రధానం కార్యక్రమానికి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ నుంచి ఆహ్వానం అందుకున్న వడ్డెర సంఘం జిల్లా నాయకులు ఆల్లకుంట నర సింహారావు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఆయన వెంట ఖమ్మంపాటి వెంకయ్యనాయుడు, అనుచరులు పాల్గొన్నారు.

మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే రాములు నాయక్

గ్రామాల్లో సీసీ రోడ్ల ప్రారంభం, శంకుస్థాపన

అడుగడుగునా పూలతో ఘన స్వాగతం

కారేపల్లి అక్టోబర్31 (విజయం న్యూస్): సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలు టీఆర్ఎస్ వైపే ఉన్నారని వైరా ఎమ్మెల్యే లావుడియ రాములు నాయక్ అన్నారు. సింగరేణి

మండలంలోనీ కారేపల్లి, చీమలవారి గూడెం, గేట్ కారేపల్లి, కొత్త కమలాపురం, పాత కమలాపురం గ్రామాల్లో సోమవారం సుమారు రూ.35లక్షలు, ఎస్సీ ఎస్టీ ఎస్డీస్, సిడీపీ నిధులతో సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, మహిళలు, నాయకులు, యువకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి నిరాజనాలు పట్టి, పూలతో బ్యాండ్ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో మహిళలు, యువకులు ఎమ్మెల్యేతో ఫోటోలు దిగడానికి ఉత్సాహం చూపారు. గేట్ కారేపల్లి యువకులు ఎమ్మెల్యేనీ శాలువాతో సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధి సంక్షేమంతో టిఆర్ఎస్ పార్టీకి ప్రజాభిమానం పెరుగుతున్నదని అన్నారు. ఆదర్శ నియోజకవర్గంగా వైరాను తీర్చిదిద్దుతానన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. దేశంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి ఒక్క టీఆర్ఎస్ ప్రభుత్వమే చేస్తుందన్నారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలే మునుగోడు అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రావును గెలిపిస్తాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ప్రజల ఆదరణ కరువైయిందన్నారు. ఈకార్య క్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ ఛైర్మన్ దుగ్గినెని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, మండల రైతు బంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను, ఎంపీటీసీ పాండ్య నాయక్, జడల వసంత, సర్పంచ్ లు మాలోత్ కిషోర్, అదేర్ల స్రవంతి, వట్టం ఉమరాణి, ఈశం అరుణ, గుగులోత్ పద్మ, భూక్య కల్పన, కారేపల్లి సంత ఛైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, కో ఆప్షన్ ఎండీ హనీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, సొసైటీ డైరెక్టర్ లు అడ్డగొడ ఐలయ్య, మర్కకట్ల రోశయ్య, నాయకులు ముత్యాల సత్యనారాయణ, సాయిని తిరుపతయ్య గుడిపూడి నరసయ్య, ఇమ్మడి తిరుపతిరావు, అడపా పుల్లారావు, తోటకురి పిచ్చయ్య, మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాంకిషోర్ నాయక్, మండల మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, యూత్ ప్రధాన కార్యదర్శి బానోత్ కోటి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజీద్ పాషా, శాఖీఖాన ఛైర్మన్ షేక్ సఫి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు తిప్పరపు నాగేంద్ర బాబు, గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ వీరన్న(చక్రం), భాస్కర్, తెలంగాణా ఉద్యమకారుడు జూపల్లి రాము, యువజన నాయకులు కంటగాని కమలాకర్, బండ కమలాకర్, మర్రి నాగేశ్వరరావు, ప్రదీప్, మూడు శ్రీను, వరికల్లు వీరభద్రం, మల్లేష్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెద్దన్న నామ

- పేదలకు నామ చేయూత
- నామ చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నల్లమల వెంకటేశ్వరరావు

ఖమ్మం, అక్టోబర్ 31(విజయంన్యూస్): ఎంపీ నామ పేదింటి పెద్దన్న అని రైతు బంధు జిల్లా సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలకు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారు లకు మంజూరైన రూ.2 లక్షల 79 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఖమ్మంలోని నామ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ప్రతి పేదింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఎంపీ నామ కృషి చేస్తున్నారని అన్నారు. పేదల సేవలో ఎంపీ నామ తరిస్తున్నారని



తెలిపారు. ప్రతి పేద కుటంబం నామ అంటే అమితమైన ప్రేమను చూపిస్తుందన్నారు. రానున్న కాలంలో ఆయన్ని కడుపులో పెట్టుకుని, కాపాడుకుంటామని స్పష్టం చేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యం ఏదో కార్యక్రమం ద్వారా పేదలను ఆదుకుంటూ పేద, బడుగు, బలహీన, వర్గాలకు అన్ని విధాలా చేయూతనందిస్తున్నారని తెలిపారు.

అందివచ్చిన ప్రతి అవకాశాన్ని పేదల దరి చేరుస్తూ పేదలకు అండగా ఉంటున్నారని అన్నారు. టీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని పేర్కొన్నారు.

గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అట్టడుగు వర్గాలను అదుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యురాలు చింతలచెర్వు లక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, సూర్యదేవర సుధాకర్, లబ్దిదారులు కోటమర్తి గోపయ్య, తోట శాంత, మైదాసు అంజమ్మ, తంబాళ్ల వెంకటేశ్వర్లు, బొడ్డు వెంకమ్మ, గుడిద రమేష్, అనంతుల సుధారాణి, షేక్ సమీన తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు ఏసిపి వెంకటేష్

- ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిలువెత్తు నిదర్శనం
- శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతర కృషి

ఏన్కూరు, అక్టోబర్ 31(విజయం న్యూస్): పోలీస్ డ్రెస్ వెనుక కాఠిన్యమే కాదు.. కరుణ, ప్రేమ, మానవత్వం, సేవాభావం ఉంటా యని నిరూపించారు కల్లూరు ఏసిపి వెంకటేష్. విధి నిర్వహణను చిత్తశుద్ధితో, అంకితభావంతో సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ కు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు ఏసిపి వెంకటేష్. కల్లూరు ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి డివిజన్ వ్యాప్తంగా ఎన్నో కేసులను చేధించి, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురి మన్ననలను పొందారు. ఉన్నతాధికారుల ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ కేరాఫ్ గా నిలిచి చెరగని ముద్ర వేశారు. డ్రగ్స్, గంజాయి, నకిలీ విత్తనాలు తదితర వాటి నియంత్రణకు గట్టి చర్యలు తీసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తూ, మరోవైపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మారుతున్న పరిస్థితులతో పాటు, పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా డివిజన్ లో ప్రధాన కూడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. నేరాల నియంత్రణకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. కరోనా సమయంలో కూడా ప్రజలకు ధైర్యం చెప్పి అవగాహన సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన హరితహారం లో భాగంగా చాలా చోట్ల మొక్కలను నాటి వాటిని సంరక్షించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి సమస్యలను, బాధలను

ఓపికతో విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ ఆత్మీయుడిగా నిలిచారు. ఏన్కూరు, ఇంద్రవెల్లి తదితర ప్రాంతాల్లో దేవాలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందించి దైవభక్తిని చాటుకున్నారు. విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారు. మూగ జీవాల పట్ల కూడా ఏసిపి వెంకటేష్ తన అభిమానాన్ని చాటుకున్నారు. వానరాల ఆకలి తీర్చేందుకు ఎప్పుడు తన వెంట అరటిపండ్లు, ఇతర ఆహార పదార్థాలను తీసుకొని వెళు తుంటారు. పలు దేవాలయాల దగ్గర తన సొంతంగా పూలు, పండ్ల మొక్కలను నాటించారు. మానవాళి మనుగడలో మొక్కల పాత్ర చాలా అవసరమని, వేలాది మొక్కలను నాటించి వన సంరక్షకుడిగా

నిలిచారు. అనేక చోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచారు. ఇలా ఏసిపి వెంకటేష్ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

ఘనంగా ఇందిరాగాంధీ

వర్ధంతి వేడుకలు

మణుగూరు అక్టోబర్,31(విజయం న్యూస్): సోమవారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 38వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీ పిసిసి సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ కుమార్ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల పక్షపాతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బ్యాంకులు జాతీయకరణ చేసిన ఉక్కుమనిషి, ఆదివాసి గిరిజనులకు భూమి పంపిణీ చేసిన దీరవనిత, బలహీన వర్గాలకు గృహ సముదాయము, బడి ఈడు పిల్లలు చదువుకోవాలి, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో రాణించాలి అన్న మానవతావాది, అలుపెరగని వీరవనిత, ఒక విప్లవ కెరటం, దేశం గర్వించదగ్గ మహా మహిళా నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీని కొనియాడారు. జోహార్, జోహార్ అని శ్రద్ధాంజలి ఘటించారు ఈకార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, నియోజకవర్గయువజన ఉపాధ్యక్షులు కోర్స ఆనంద్, నియోజకవర్గ నాయకులు కాటబోయినా నాగేశ్వరరావు,మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటీ సౌజన్య, మండల నాయకులు గొల్ల సాంబయ్య, కలబోయినా మాధవ్ రావు, కలబోయినా సుబ్రమణ్యం,సంపత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో

కార్డెన్ అండ్ సెర్చ్

- 12 వాహనాలు కాగితాలు లేనివిగా గుర్తింపు
- మారకద్రవ్యాలు సైబర్ క్రైమ్సకు బానిసలు కావొద్దు

అశ్వారావుపేట అక్టోబర్ 31(విజయం న్యూస్): మారకద్రవ్యాలు సైబర్ క్రైమ్స్ వంటి వాటికి బానిసలు కావద్దని సూచించారు సి.ఐ బాలక్రుష్ణ. అశ్వారావుపేట వడ్డెర కాలనీలో సోమవారం పోలీస్ కార్డెన్ అండ్ సెర్చ్.నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు.ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడి,విలువైన తమ జీవితాలను నాశనం

చేసుకొంటున్నారని,తల్లిదండ్రులు ఈ విషయంలో తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీసీ కెమెరాలు గురించి అవగాహన కల్పించి అనుమానితులు సంచరిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని కోరారు.వాహనాలను తనిఖీ చేసారు.ఇందులో 52 వాహనాలు పోలీస్ స్టేషన్‌కి తరలించగా, వీటిలో 12 వాహనాలు సరైన పత్రాలు, రిజిస్ట్రేషన్ నెంబర్లు లేని వాహనాలుగా గుర్తించారు. అప్రమత్తంగా మెలగాలని కోరారు.కార్యక్రమంలో ఎస్సై లు రాజేష్ కుమార్,సాయికిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

జోడోయాత్రకు భారీ సంఖ్యలో

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 31 (విజయం న్యూస్): తిరుమలాయపాలెం సోమవారం: భారత్ జోడో పాదయాత్ర కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలసి బస్సు లో ప్రయాణిస్తున్న తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్,జూలకంటి సాగర్ రెడ్డి భారత మాజీ ప్రధాని తనయుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర కు పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలం దమ్మయిగూడెం లో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం ఏర్పాటుచేసిన బస్సులో కార్యకర్తలతో కలసి పాదయాత్రకు వెళ్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ జోడో కార్యక్రమంలో జల్లెపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పొట్ల కిరణ్, మాజీ సర్పంచ్ వెంకన్న, పైనంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్సూర్, మల్లయ్య, అంజయ్య, బిరోలు మాజీ సర్పంచ్ రఘురాం రెడ్డి, బచ్చోడు ఎంపిటిసి పాప, రమణ, రఘునాథపాలెం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి వెంకన్న, మహేష్, బ్రమయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, కుక్కలతండా గ్రామ కాంగ్రెస్ నాయకులు భద్రు, తిమ్మకపెట

గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరరావు, పిచ్చయ్య, పడమటితండా గ్రామ కాంగ్రెస్ నాయకులు హనుమంతు, పఠాన్, హైదరసాయిపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు శంకర్, చిరంజీవి, దమ్మయిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు పల్లి ఉపేందర్, రమేష్, సురేష్, కేశపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు లింగయ్య, నరేష్, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు జి మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, మోహన్, దేవేందర్, చందు, సుమన్, మహేష్, నగేష్, అశోక్, తదితర కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు